

100 మంది విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ద్రాక్షారామ భీమేశ్వర దంత వైద్యశాల వైద్యులు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో అన్నాయిపేట, వెలంపాలెం ప్రాథమికోన్నత పాఠశాల్లో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 100 మంది విద్యార్థులకు నోటి సమస్యల పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా పేస్టులు, బ్రష్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు ముత్తయ, జానకిరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.



టూత్ పేస్ట్‌లు, బ్రష్‌లతో విద్యార్థులు తదితరులు

గ్రామాల్లో విస్తరిస్తున్న లే ఔట్లు

- పచ్చదనం కనుమరుగు
- పర్యావరణానికి పొంచి ఉన్న ముప్పు

ప్రజాశక్తి - అంబాజీపేట

గ్రామీణ ప్రాంతాల్లో లేఔట్లు విస్తరిస్తున్నాయి. ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకు పరిమితమైన రియల్ ఎస్టేట్ వ్యాపారం గ్రామీణ ప్రాంతాలకు విస్తరించింది. రియల్ ఎస్టేట్ పేరుతో కొబ్బరి తోటలు ధ్వంసం చేస్తుండడంతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లేఅవుట్లు వేయాలంటే పంచాయతీ, డిటిపిఒ అనుమతులు తీసుకోవాలి. సంబంధిత స్థలం వ్యవసాయేతర భూమిగా (బీడు భూమి)ఉండాలి. సామాజిక అవసరాలకు 10 శాతం స్థలం కేటాయించాలి. వాటితో పాటు ప్రధాన రోడ్లు 33 - 40 అడుగుల వెడల్పు ఉండేలా ఏర్పాటు చేయాలి. ఈ నిబంధనలు మండల పరిధిలో ఎక్కడో గాని అమలు జరగడం లేదు. లేఔట్లు వేసే ప్రాంతం ఎవరికి కనిపించకుండా పరదాలు కట్టి పచ్చని చెట్లు ధ్వంసం చేస్తున్నారు.

విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్

కాస్త పెట్టుబడి, అధికార అండ ఉండడంతో తక్కువ కాలంలో రూ.కోట్లకు పడగలెత్తి దురాశతో కొందరు లేఔట్లు వేసేస్తున్నారు. అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్న వారిని కట్టడి చేసే విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాల్సి ఉన్నా చర్యలు అంతంత మాత్రంగా ఉన్నాయి. వాకలగరువు, తొండవరం ప్రధాన ఆర్ అండ్ బి రహదారి నానుకొని కొబ్బరి తోట ధ్వంసం చేసి లేఔట్లుగా మార్చి వేశారు. గ్రామీణ ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మరింతగా విస్తరించింది. వ్యవసాయ భూములు ధ్వంసం చేస్తుండడంతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని స్థానికుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మాచవరం, పుల్లేటికుర్రు, మొసలపల్లి, వక్కలంక, ఇసుకపూడి, చిరతపూడి, ముక్కామల, పలు గ్రామాలలో లేఅవుట్ల సంస్కృతి ఇంకా విస్తరిస్తోంది. పంచాయతీ అధికారుల హెచ్చరించినా యజమానులు స్పందించక పోవడంతో చివరకు లేఅవుట్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. అంబాజీపేట నుంచి ఆర్ అండ్ బి రోడ్డు విస్తరించడంతో రోడ్ల నానుకొని ఉన్న కొబ్బరి తోటలు రియల్ ఎస్టేట్ గా మారిపోతున్నాయి. తొండవరం సరిహద్దులో సుమారు రెండు ఎకరాల కొబ్బరి తోటలో 150 కొబ్బరి చెట్లు వరకు ధ్వంసం చేసి లేఔవుట్ గా మార్చి వేశారు. వాటిపై అధికారులు చర్యలు తీసుకోక పోవడంతో వ్యవసాయ భూములు కనుమరుగైపోయే ప్రమాదం ఉందని ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతోంది.



తొండవరం కొబ్బరితోటలో ఏర్పాటుచేస్తున్న అక్రమ లేఔట్

అనుమతులున్నా చర్యలు తీసుకుంటాం

మండలంలోని వాకలగరువు గ్రామంలో కొందరు లేఔట్ నిర్మాణానికి అనుమతులు తీసుకున్నారు. కొబ్బరి తోట నరికి వేస్తున్నట్టు మాకు ఫిర్యాదులు అందాయి. మా అధికారులు లేఔట్ సందర్శించి తగు చర్యలు తీసుకుంటాం.

- జె. విమల కుమారి, తహశీల్దార్, అంబాజీపేట

నోటీసులు ఇస్తాం

గ్రామాల్లో అనధికారికంగా ఏర్పాటు చేస్తున్న లే ఔట్లను గుర్తించి మాకు తెలియపరచలేదు. వారికి నోటీసులు ఇస్తాం అనుమతులు లేని ఈ భూములు కొనుగోలు చేయవద్దని ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటాం.

-డి.లక్ష్మీపతి, కార్యదర్శి, తొండవరం

ఈదురు గాలులు.. భారీ వర్షం

ప్రజాశక్తి-యంత్రాంగం

ద్రోణి ప్రభావంతో బుధవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలుచోట్ల ఈదురుగాలులతోకూడిన వర్షాలు కురిశాయి. గత కొద్ది రోజుల నుంచి ఆకాశం మేఘావృతమై ఉంటోంది. అకాల వర్షంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

మండపేట మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం గాలి వాన కురిసింది. గత కొద్ది రోజులు నుంచి ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలు వర్షంతో సేదతీరారు. అయితే కొద్ది రోజుల్లో పంట చేతికి రామన్న నేపథ్యంలో వర్షం కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం మరింతగా కురిస్తే పంట దిగుబడి తగ్గిపోవడంతో పాటు రైతులు నష్టపోయే అవకాశంలో ఉన్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలో అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. **రామచంద్రపురం** ద్రోణి ప్రభావంతో బుధవారం మధ్యాహ్నం నుండి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. దీనితో జనజీవనం స్తంభించింది. వర్షం కారణంగా పట్నంలోని రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. మరోవైపు దాళ్వా వరిచేలన్ని ఈయనకు దశలో ఉండగా భారీ వర్షాలతో ఈదురుగాలులతో నష్టం వాటిలో ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాలకు సామాన్యులు ఇక్కట్లకు గురయ్యారు. వర్షాలు వల్ల చిరు వ్యాపారులు అసహనం వ్యక్తం చేశారు. మూడు రోజులపాటు వర్షాలు ఈదురుగాళ్లు ఇరుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.



మండపేటలో కురుస్తున్న వర్షం



వర్షంతో నీట మునిగిని ద్రాక్షారామ-యానాం రోడ్డు

రెండు గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి-మామిడికుదురు

మండలంలోని అప్పన పల్లి, పెదపట్నంలంక గ్రామాల్లో బుధవారం నగరం ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని మెయిన్ రోడ్డుల్లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్), స్థానిక పోలీసులతో కలిసి కవాతు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పెదపట్నంలంక లో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న ఎస్ఐ

రబీలో ఆశాజనకంగా వరి దిగుబడి

ప్రజాశక్తి - ఆలమూరు

రైతులు దాల్వా వరిసాగులో ధాన్యం దిగుబడి ఆశాజనకంగా కనిపిస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వరి పంటను ఆలమూరు ఎడిఎ కె.నాగేశ్వరరావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే రైతు భరోసా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. పలువురు రైతులను ప్రశ్నించి పంట కోతకు వచ్చే తేదీ, నీటి ఎద్దడి గురించి అడిగి తెలుసుకున్నారు. వరి పంటను పరిశీలించి ఎటువంటి తెగుళ్ల ఉదతిలేదని, దిగుబడి దాదాపు 50 నుండి 55 బస్తాల వరకు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రాలు, పిఎసిఎస్ లను సందర్శించి సిబ్బందికి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తీసుకోవలసిన చర్యలుపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ సోమిరెడ్డి లక్ష్మీ లావణ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



వరి కంకులు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు

ఆంగ్ల పరీక్షకు 103 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పదో తరగతి పరీక్షల్లో భాగంగా బుధవారం జరిగిన ఇంగ్లిష్ పరీక్షకు 365 మంది గైర్హాజరు అయినట్లు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి ఎం. కమల కుమారి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 112 కేంద్రాల్లో రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులు19346 మందికి గాను బుధవారం 18981 మంది హాజరయ్యారన్నారు. డిఇఒ ఎం.కమల కుమారి ముమ్మిడివరం బాలికల గురుకుల పాఠశాల మరియు జెడ్‌పి బాలుర పాఠశాలల్లోనూ, డివైఇఒ అమలాపురం మరియు రామచంద్రాపురం డివిజన్‌లతో పాటు అనాతవరం ప్రభుత్వ పాఠశాల్లో ఎన్.ఫణి మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. ముమ్మిడివరం మండలంలో రెగ్యులర్ మరియు ప్రయివేటు విద్యార్థులు 733 మందికి 722 మంది హాజరు కాగా 11 మంది గైర్హాజరైనట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. **అంబాజీపేట** పదవ తరగతి పరీక్షల్లో మూడవ రోజైన బుధవారం ఇంగ్లిష్ పరీక్షకు 9 మంది బాలురు, 5గురు బాలికలు గైహాజరు అయినట్లు ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ తెలిపారు. అంబాజీపేట సెంటర్ నందు 9 మంది, తొండవరం సెంటర్‌లో 4 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైయ్యారన అన్నారు. **మామిడికుదురు** మామిడికుదురు మండలంలో మూడవ రోజు ఇంగ్లీస్ పరీక్షకు 16మంది బాలురు,12మంది బాలికలు గైరాజరయినారని విద్యా శాఖధికారి లక్ష్మీ నారాయణ తెలిపారు 534మంది బాలురు, 513మంది బాలికలు పరీక్షలు రాశారని అన్నారు.

పలుచోట్ల ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-యంత్రాంగం

ఓటు హక్కుపై పలుచోట్ల బుధవారం అవగాహనా కార్యక్రమాలు, అవగామనా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు

అమలాపురం18 సంవత్సరాల నిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై, ప్రజాస్వామ్యాన్ని బలో పేతం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి, రిటర్నింగ్ అధికారి జి కేశవర్ధన్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. బుధవారం భారత ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు క్రమబద్ధమైన ఓటర్ల విద్య ఎన్నికల భాగస్వామ్యం (స్వీప్) పేరిట నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఓటు విలువైనది అనే అంశంపై స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు అవగాహనా ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఓటు యొక్క ఆవశ్యకత నినాదాలతో రూపొందించిన పతంగుల పండగలో పాల్గొని పతంగు లను ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకొనే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఓటర్లకు అవగాహన కార్యకలాపాలు నైతిక ఓటింగ్ గురించి ఓటర్లకు హోమ్ ఓటింగ్ సౌకర్యాల గురించి అవగాహన పెంపొందిస్తారన్నారు మొదటిసారి ఓటర్లు, థర్డ్ జెండర్, సర్వీస్ ఓటర్లు, సీనియర్ సిటిజన్లు, వికలాంగులు, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై అవగాహన పెంపొంది స్తారన్నారు. ప్రతి ఓటు క్రియాశీల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుం దన్నారు. ఈ పోటీ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు ప్రాముఖ్యతను సంతరించు కుంటుందనే దిశగా స్వీప్ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఎపిడి మధుసూదన్, జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ పథక సంచాలకులు వి.శివశంకర్ ప్రసాద్, ఆర్‌డిఒ కార్యాలయం సిబ్బంది ఆదిత్య, విద్యా నిధి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. **కొత్తపేట** ప్రజాస్వామ్యానికి పునాది ఓటుహక్కేనని అక్కడనుండి ప్రజాస్వామ్య విజయం ప్రారంభమవుతుందని స్థానిక శతాబ్ది డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కట్టా నాగమోహన్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రంఆధ్వర్యంలో నూతన ఓటర్ అవగాహనా కార్యక్రమం డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ కె ఫణీంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాగమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన ఓటర్లకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజరికం ప్రజాస్వామ్యానికి పునాది ఓటర్లే అని అన్నారు. చట్టసభలకు ఓటర్లు ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారన్నారు. నిస్వార్ధ, నిజాయితీ నీతిమంతులైన నాయకులను ప్రజాప్రతినిధులుగా మనం ఓటు ద్వారా ఎన్నుకోవాలన్నారు. నూతన ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి రెడ్డి సత్యనారాయణ సీనియర్ అధ్యాపకులు గన్నవరపు శ్రీనివాస్, మెర్ల సుధ, వివివిఎస్.సుబ్బారావు, ఆఫీస్ ఇన్చార్జిలు శీలం ప్రశాంత్ కుమార్, అల్లాడి సాయి భాస్కర్, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు టి సతీష్ బి మణికంఠ ఏ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



కొత్తపేట శతాబ్ది డిగ్రీ కళాశాల్లో అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



అమలాపురంలో అవగాహనా ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్‌డిఒ



పార్టీ నాయకులు తో గొల్లపల్లి సూర్యారావు

గెద్దాడలో గొల్లపల్లి ప్రచారం

ప్రజాశక్తి-మామిడికుదురు

గెద్దాడలో బుధవారం వైసిపి శ్రేణులతో కలిసి రాజోలు వైసిపి అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిట కే సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. ప్రచా రం లో సర్పంచ్ గుబ్బల గీతా భవాని, ఎంపిటిసి సభ్యురాలు జవ్వాది పద్మావతి, సూరి సెట్టి బాబి, బొలిసెట్టి భగవాన్,జవ్వాది సత్తి బాబు, చిట్టూరి కాశీ, తదితరులు పాలుగున్నారు.

ఎంఎల్‌సిని కలిసిన గొల్లపల్లి

అమలాపురం(అల్లవరం) ఎపి శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్‌ను రాజోలు నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అల్లవరం మండలం గోడి గ్రామంలో ఆయన స్వగృహం నందు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ దుశ్శాలువాలతో ఒకరినొకరు పరస్పరం సన్మానించుకున్నారు. ఇజ్రాయిల్ మాట్లాడుతూ రాజోలు నియోజవర్గంలో సూర్యారావు గెలుపు కోసం తాను సంపూ ర్ణంగా పనిచేస్తానని అన్నారు. రాజోలు సీటు ను గెలిపించి జగన్‌కు గిఫ్ట్ గా ఇవ్వాల న్నారు. వారి వెంట వైసిపి రైతు విభా గం కార్యదర్శి చెట్ల సత్యనారాయణ, నామవరపు హనుమంత రావు తదితరులు ఉన్నారు.

ద్వారపూడిలో వైసిపి నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట

ద్వారపూడి గ్రామంలో నూతన వైసిపి కార్యాలయాన్ని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి, రంపచోడవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కర్రి పాపారాయుడు, గ్రామ సర్పంచ్ ఈతకోట కిన్నెరలతో కలిసి బుధవారం ప్రారంభించారు. తోట మాట్లాడుతూ ద్వారపూడి, జెడ్. మేడపాడు వైసిపి నాయకులకు, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు పార్టీ కార్యాలయం ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తులా శేష రావు, చిక్కాల శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తోట

వెంకన్న హుండీ ఆదాయం రూ.93.10 లక్షలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని బుధవారం ఆలయ వసంత మండపంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి డి.నాగమల్లేశ్వరరావు పర్యవేక్షణలో లెక్కించారు. 28 రోజులగాను రూ.93,10,393, 40 గ్రాముల బంగారం, 1 కేజీ వెండి, వివిధ దేశాల విదేశీ కరెన్సీ వచ్చాయని ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్ తెలిపారు. విశ్వేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కించగా రూ.2,36, 159 వచ్చాయని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ధర్మకర్త మండలి సభ్యులు శనగల సత్యనారాయణ, మన్యం భాను గ్రామస్తులు పాల్గొన్నారు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

పంట బోదె పూడికతీత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

వేసవి దృష్ట్యా గోపవరం గ్రామంలో బ్రాహ్మణ చెరువులో నీరు నిం పేందుకు బుధవారం పంట బోదెలోని పూడికతీత పనులను చేపట్టారు. చెరువుకు నీరు వెళ్లే ప్రధాన పంట బోదె మూసుకు పోవడంతో సర్పంచ్ కుంచే బుల్లియ్య (బాబాయ్) కూలీలతో పూడికతీత పనులు చేపట్టారు. వేసవిలో పంట కాలువలు మూసివేసిన అనంతరం చెరువులో నీరు నీటి ఎద్దడి లేకుండా ప్రజల అవసరాలకు పశు వులు నీరు తాగేందుకు ఉపయోగపడుతుందని అందుచేత చెరువును పూర్తి స్థాయిలో నీరు నింపేందుకు చర్యలు తీసుకున్నట్టు సర్పంచ్ బుల్లియ్య తెలిపారు.



పూడికతీత పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ బుల్లియ్య

ఎన్నికల నియమావళిని పాటించాలి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రశాం తంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని కోనసీమ జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా రెవెన్యూ అధికారి వారి ఛాంబర్ నందు ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా రెవెన్యూ అధికారి సమావేశం నిర్వహించారు. డిఆర్‌ఒ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంతవుందో రాజకీయ పార్టీల నుంచి కూడా అంతే సహకారం అవసరమన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో రాజకీయ పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న వ్యక్తులకు సంబంధించిన ఫొటో లను, ఫ్లెక్సీలను అన్ని కార్యాల యాలు, ప్రయివేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా ఎన్నికల నిబంధనల మేరకు తొలగించాల న్నారు. ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా విధులు బాధ్య తలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో పాటు ఎన్నికల విధుల నిర్వహణకు ఎటువంటి కొరత లేకుండా సిబ్బందిని సంసిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.తక్షణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో గుర్తించిన ఫొటోలను, పోస్టర్లను, ఫ్లెక్సీ, బ్యానర్లను తొలగించడానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలోనున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించ కూడద న్నారు. సెక్షన్ సూపరింటెండెంట్ టి.వైద్యనాథ్ శర్మ కలెక్టరేట్ ఎఒ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్, భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున కామన ప్రభాకరరావు, వైసిపి తరపున సంసాని నాని, టిడిపి తరపున అల్లాడి స్వామినా యుడు, సిపిఎం తరపున కారెం వెంకటేశ్వరరావు, బహుజన్ సమాజ్ పార్టీ తరపున కాశీ లక్ష్మీ భవాని, రాజకీయ పార్టీల ప్రతిధులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు

పలుచోట్ల వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లా పలుచోట్ల టిడిపి, జనసేనకు చెందిన పలువురు నాయకులు బుధవారం వైసిపిలో చేరారు.


మండపేట ద్వారపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, మాజీ ఎంపిపి అడబాల బాబ్జి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పంతంగి లలితా సుందర్, బండారు చంద్రశేఖర్, బుత్తాల నాగశ్రీ తదిరులు వైసిపిలో బుధవారం చేరారు. వారికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి, రంపచోడవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కర్రి పాపారాయుడు, ద్వారపూడి గ్రామ సర్పంచ్ ఈతకోట కిన్నెర తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** వాడపాలెం గ్రామం నుంచి జనసేన పార్టీ ప్రధాన నాయకులు బండారు చక్రధరరావు, బండారు సందీప్, బండారు వెంకటేశ్వరావు, బండారు నాగేశ్వరరావు, కొప్పిశెట్టి వెంకటేశ్వరావు తదితరులు ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు.

నెలాఖరులోగా ఆస్తి పన్ను చెల్లిస్తే వడ్డీ రాయితీ

ప్రజాశక్తి-మండపేట

మండపేట మున్సిపాలిటిలో మార్చి నెలాఖరులోగా ఆస్తి పన్ను చెల్లిస్తే పూర్తి వడ్డీ రాయితీ వర్తిస్తుందని మున్సిపల్ రెవెన్యూ అధికారి జెవిఎస్.శాస్త్రి బుధవారం తెలిపారు. ప్రస్తుతం 13,142 అసెస్మెంట్లకు రూ.5.44 కోట్లు డిమాండ్ ఉందన్నారు. ఈ నెలాఖరు లోగా కనీసం 90 శాతం పన్ను వసూలు పూర్తి చేయాల్సి ఉండగా 66 శాతం మాత్రమే వసూలయ్యిందన్నారు. ముందుగా చెల్లించిన వారికి సైతం వడ్డీ రాయితీ వర్తిస్తుం దన్నారు. ఆ నగదు వచ్చే పన్నులో మినహాయింపు ఉంటుందని ఆయన చెప్పారు.

కార్టూ'నిజం'



12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు

ప్రజాశక్తి-అమలాపురం

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కి ప్రత్యామ్నాయంగా 12 రకాల ఇతర గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

లోక్ సభ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2024 లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎపిక్ కార్డులు(ఓటరు గుర్తింపు కార్డులు) ఉన్నవారు ఆ కార్డులను పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి తమ ఓటు వినియోగించుకోవాలన్నారు. ఎపిక్ కార్డులు తీసుకు రాలేని పక్షంలో ఎన్నికల జాబితా లో పేర్లు నమోదైన ఓటర్లు 12 రకాల ఇతర గుర్తింపు కార్డులలో కూడా ఏదో ఒక కార్డు తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

12 రకాల ఇతర గుర్తింపు కార్డులు ఇవే..

1. ఆధార్ కార్డు, 2. ఎంఎన్ఆర్ఇజిఎ జాబు కార్డు 3.బ్యాంకులు లేదా పోస్ట్ ఆఫీసులు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్ పుస్తకాలు(పాస్ బుక్),4. కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, 5. డ్రయివింగ్ లైసెన్స్, 6. పాన్ కార్డు, 7.ఎన్‌పిఆర్ కింద ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, 8.ఇండియన్ పాస్ పోర్టు, 9.ఫొటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, 10. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు.11. ఎంపీ, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, 12.సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన వికలంగుల గుర్తింపు కార్డు. ఓటరు గుర్తింపు కార్డు(ఎపిక్ కార్డు) కార్డులో స్పెల్లింగ్ తప్పులు ఉన్నా ఆ ఓటరు నిజమైన ఓటరేనని నిర్ధారి ంచుకున్న తర్వాత ఓటు వేయ దానికి అనుమతి ఇస్తార న్నారు. ఓటు వేసే పోలింగ్ స్టేషన్ ఎన్ని కల జాబితాలో త`మ ఓటు కలి గిన ఓటర్లు.. మరొక అసెం బ్లీ నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రే షన్ అధికారి జారీ చేసిన ఎపిక్ కార్డు ద్వారా కూడా ఓటు వేయ డానికి అనుమతి ఇస్తారన్నారు. ఒకవేళ ఓటరు గుర్తింపు కార్డులో ఫోటో తప్పుగా ఉంటే మాత్రం ఇతర 12 రకాల గుర్తింపు కార్డుల లో ఏదో ఒకటి చూపి ఓటు వేయొచ్చన్నారు. ఓటర్ల జాబితాలో నమోదైన ఓవర్సీస్ ఓటర్లు ఒరిజినల్ పాస్‌పోర్టుని గుర్తింపుగా చూపించి మాత్రమే ఓటు వేయొచ్చన్నారు. ఇతర గుర్తింపు కార్డులు అను మతించ బడవన్నారు



కలెక్టర్ హిమాన్షు శుక్లా

నేరాలు ఘోరాలు

సారా విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి- కడియం

కడియం సిఐ బి.తులసీధర్ ఆధ్వర్యంలో ఎస్ఐ బి.ఎన్.దుర్గాప్రసాద్, టి.కృష్ణసాయి సిబ్బందితో కలిసి మండలంలోని దుళ్లలో వేర్వేరు ప్రాంతాల్లో బుధవారం దాడులు నిర్వహించి సారా విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. వేములూరు వెంకట్రావు, కళ్లెం కాంతారావులను అరెస్టు చేసి వారి నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామని సిఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరపరిచినట్లు ఆయన తెలిపారు.

సారా తరలిస్తున్న వ్యక్తికి రిమాండ్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సారాను విక్రయించేందుకు తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా అతనికి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సారాను నిర్మూలించేందుకు డిఎస్‌పి కెవి.రమణ పర్యవేక్షణలో రావులపాలెం సీఐ శ్రీ రామ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఐ యస్. శ్రీనివాసు తను సిబ్బందితో మండలం గ్రామాలలో సారా స్థావరాలపై విస్తత దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో పేరవరం గ్రామ శివారులో సారా తరలిస్తున్న గ్రామానికి చెందిన పాములు సత్తిబాబు ను అదుపులోకి తీసుకుని అతను వద్దనుంచి10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి , కొత్తపేట కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

10లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని కేదార్లంక, వీధివారిలంకలోని లంక పొలాల్లో ఈనెల 19 నిర్వహించిన దాడుల్లో 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు అంగర ఎస్ ఐ అందే పరదేశి తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ఇవి.. విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన నిందితులు కరుపోతు ప్రసన్నకుమార్, పొద్దాక వెంకటవర్మలను అదుపులోకి తీసుకుని ఆలమూరు జెఎఫ్‌సిఎం కోర్టుకు తరలించమన్నారు. ఘటనా స్థలంలో డ్రమ్ములు, కట్టెల పొయ్యెలను ధ్వంసం చేశామని, 3 గిన్నెలు, పాల్తిన్ కవర్లు, రూ.3 వేలు విలువచేసే 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

5 డొమెస్టిక్ సిలెండర్ల స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పట్టణంలోని నారాయణపురంలో బుధ వారం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులు దాడులు నిర్వహించారు. 'రుచి కర్రీ పాయింట్ అండ్ కేటరింగ్‌లో నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న ఐదు డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. యజమాని ఎన్.సుబ్బలక్ష్మిపై కేసు నమోదు చేశారు. ఈతనిఖీల్లో విజిలెన్స్ అధికారి శ్రీనివాసరెడ్డి,

అదుపు తప్పిన కారు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం రాజావైరి గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యానాం నుండి కోటిపల్లి వైపు వస్తున్న కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకుపోయింది. అయితే ఇక్కడ గ్రామస్తులు ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను ఢీకొనడంతో కాల్వ చివరికి వెళ్లి ప్రమాదం నుండి బయటపడ్డారు. అయితే గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను సిమెంట్ పోల్స్ ఈ ప్రమాదంలో ధ్వంసమైంది. దీంతో గ్రామస్తులుకారును బయటకు తీశారు. కారు యజమానిని దెబ్బతిన్న ఫ్రెన్సింగ్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

బంగారం చోరీ చేసిన వ్యక్తికి రిమాండ్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఇంటిలో ఎవరూ లేని సమయం లో ఇంటిలో కి ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారు నగలు దొంగిలించిన వ్యక్తికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 12న మండలంలోని ర్యాలీ గ్రామంలో చెందిన మిద్దె భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు ఇంటికి తాళాలు వేసి బంధువుల ఇంటికి వెళ్లారు . మరుసటి రోజు ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. వారు గదిలోకి వెళ్లి చూసేసరికి బీరువాలో ఉండవలసిన 32 గ్రాముల బంగారం వస్తువులు లేకపోవడంతో.. గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని భావించిన భాగ్యలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కసు నమోదు చేసిన ఎస్ఐ ఎస్.శ్రీనివాసు దర్యాప్తును వేగవంతం చేశారు. గ్రామానికి చెందిన వెంకటాపు పల్లపురాజుని అనుమానితునిగా గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించి అతని వద్ద నుంచి 32 గ్రాముల బంగారం రికవరీ చేసి కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరుపరిచారు. నిందితునికి వెంకటాపు పల్లపురాజుకు న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు

రైలు ట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట అయిదు తూముల సమీపంలోని సమీపంలో అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద పిఠాపురం ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం బుధవారం స్థానికులు గుర్తించారు. ఈ మృతదేహం రెండుగా చీలిపోయి ఉండడంతో, ఆత్మహత్య లేక రైలు నుంచి ప్రమాద వశాత్తు పడి మృతి చెందాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రమాదం తెల్లవారుజామున జరిగి ఉంటుందని భావిస్తున్నారు. కాగా స్థానికులు ఈ మృతదేహం సమాచారం ను సామర్లకోట రైల్వే స్టేషన్ ఆర్‌పిఎఫ్ పోలీసులకు వివరాలు అందజేశారు. మృతుని వివరాలు, మృతికి కారణం పూర్తిగా తెలియాల్సి ఉంది.

కులం పేరుతో దూషించారని ఫిర్యాదు

ప్రజాశక్తి-మండపేట

కులం పేరుతో దూషించారంటూ గొల్లపుంత టిడ్కో కాలనీకి చెందిన మీసాల దేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎ బ్లాక్లో ని ఇంటి మెయిన్ డోరును అదే బ్లాకులో ఉంటున్న బాలిక ఈనెల 10న పాడు చేసిందన్నారు. బాగు చేయించమని ఆమె తల్లిదండ్రులను అడగ్గా దిక్కున్న చోట చెప్పుకోవాలంటూ దూషించినట్లు తెలిపారు. 12న తన కుమారుడు సతీష్ మేడపైకి వెళుతుండగా కులం పేరుతో అవమానించారని ఫిర్యాదు చేశారు. బాలిక తల్లితో పాటు మరో అయిదుగురు మహిళలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా వేణుగోపాల స్వామి రథోత్సవం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగరలో రుక్మిణి,సత్యభామ సమేత వేణుగోపాలస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి రథాన్ని పూలమాలలతో అలంకరించారు. రథం లో స్వామి వారి ఉత్సవమూర్తులను గ్రామ వీధుల్లో బ్యాండ్ మేళాలు, డప్పు వాయిద్యాలు, విచిత్ర వేషధారణలు, బాణసంచా కాల్చుతూ వేణుగోపాల స్వామి రథాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి స్థానిక పోలేరమ్మ గుడి వద్ద తీర్థం మహోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో యాత్రికులు స్వామివారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.రథోత్సవం ఊరేగింపు లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎవిబిజె.రామలింగం ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ సన్నిధిలో రాత్రి వేద పండితులు వేణుగోపాల స్వామి వారి దివ్య కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగర, పడమర కండ్రిక గ్రామస్తులతో పాటు యాత్రికులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం పెద వంతెన వద్ద నిర్మించిన ఆలయంలో భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు తంగిరాల దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జెడ్‌పిటిసి సభ్యులు పుట్ట పూడి వీర వెంకట సూర్యనారాయణ, తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద నిర్వహించిన భారీ అన్న సమారాధనకు గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల యాత్రికులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు,అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు ,పాల్గొన్నారు.

ఆదిత్యలో 22, 23 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. 'మెటీరియల్స్ మరియు ఎనర్జీ సైన్స్' అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో వివిధ దేశాలకు ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మొదటిరోజు జరిగే సదస్సులో తిరుచ్చి ఎన్ఐటి మెకానికల్ విభాగం ప్రొఫెసర్. డాక్టర్ వి.ఆనందాకృష్ణన్, రెండో రోజు సదస్సులో కాకినాడ జెఎన్‌టియు మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.గోపాలకృష్ణ పాల్గొంటారని చెప్పారు. సౌదీ అరేబియా నుంచి సన్ వే యూనివర్సిటీలో రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్.సైధర్ రెహ్మాన్ ఆన్‌లైన్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

మెరుగైన సేవలందించేందుకు కృషి

ప్రజాశక్తి - కాకినాడ

ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ (కెసిబిఎస్) అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక సూర్య కళామందిరంలోని కెవిఆర్‌కె ఆడిటోరియంలో సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. మేనేజర్ చీమలకొండ గంగాధరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆడిటర్ పి.సుబ్రహ్మణ్యం సభ్యుల ఇన్ కమ్‌టాక్స్ సందేహాలను నివృత్తి చేశారు. అధ్యక్షుడు కోసూరి మాట్లాడుతూ సభ్యుల ఆదరాభిమానాలతో ఇటీవలే శతాబ్ది ఉత్సవాలను ఏడాది పాటు వేడుకగా జరుపుకున్నామన్నారు. ప్రతి నెలా వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఖాతా దారులకు మెరుగైన సేవలు అందించడమే కేసిబిఎస్ ప్రధాన లక్ష్య మన్నారు. సమావేశంలో కెసిబిఎస్ ప్రధాన కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు కోసూరి లక్ష్మీప్రసాద్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టకూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద ఆయా విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. యానాం రీజెన్సీ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమాలలో భాగంగా బుధవారం వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాలలో 'మహిళల విద్య- సాధికారత' అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో అధ్యాపకురాలు దుర్గాదేవి, దుర్గామణి మాట్లాడారు. ప్రిన్సిపల్ మార్తాండ ప్రసాద్, 50 మంది వాలంటీర్లు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-మండపేట

లారీ ఢీకొని వ్యక్తి గాయపడిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పులగుర్తకు చెందిన మానుపాటి సత్యనారాయణ కోళ్ల కొనుగోలుకు మంగళవారం తెల్లవారుజామున ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మారేడుబాక సెంటరు వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో సత్య నారాయణకు గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. మాచ వరానికి చెందిన అమల దాసు అజయ్ ఫిర్యాదుతో కేసునమోదు చేసినట్లు ఎఎస్ఐ బి. వెంక టేశ్వ రరావు తెలిపారు.

గోగన్నమఠంలో పెద్దింట్లమ్మ జాతర

ప్రజాశక్తి -మామిడికుదురు

గోగన్నమఠం తోట మెరకలో పెద్దింట్లమ్మ అమ్మ వారి జాతర ఘనంగా నిర్వహించారు. బుధవారం లక్ష కుంకమ పూజ నిర్వహించి నట్లు నిర్వహక కమిటీ తెలిపింది కుంకమార్చన అనంతరం అమ్మ వారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. నెల రోజుల పాటు జాతర మహోత్సవాలు జరుగు తాయన్నారు.

కూటమితో వైసిపిలో ఓటమి భయం

ప్రజాశక్తి-మండపేట



మాట్లాడుతున్న ఎంఎల్ఎ జోగేశ్వరరావు, రాంబాబు

మహాకూటమితో వైసిపి నాయకులకు ఓటమి భయం పట్టుకుందని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు తప్పుడు రాజకీయాలు మానుకోవాలన్నారు. కార్యకర్తలు జోలికి వస్తే సహించేది లేదన్నారు. ఇకనైనా తప్పుడు రాజకీయాలు మానుకోవాలని లేదంటే మరో రెండు నెలల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. అనంతరం టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు మాట్లాడుతూ మండపేట నియోజవర్గంలో కుల రాజకీయాలకు చోటు లేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు సిరంగు ఈశ్వరరావు, గుండు వీర తాతరాజు తదితరులు పాల్గొన్నారు.